సాక్షి తిరుపతి

శనివారం । 23 । మార్చి । 2024



ఫిదా!

ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాలనకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఫిదా అవుతున్నారు.

-IIలో



వెళ్లొస్తా నేస్తమా!

నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రంలో విదేశీ విహంగాలు స్వదేశాలకు పయనమయ్యాయి.

-IIలో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ శనివారం(సా)	సహర్ ఆదివారం(ఉ)
తిరుపతి	6-27	4-55
గూడూరు	6-22	4-52

న్యూస్‌రీల్

ఇంగ్లిష్ పరీక్షకు 541 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం తిరుపతి జిల్లా వ్యాప్తంగా 162 పరీక్షా కేంద్రాల్లో మ్యాథ్స్ పరీక్ష జరిగింది. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించిన పరీక్షకు 27,182 మంది హాజరవ్వాల్సి ఉండగా వారిలో 541 మంది గైర్హాజరైనట్టు డీఈఓ డాక్టర్ వీ.శేఖర్ తెలిపారు. అలాగే ఈ పరీక్షకు ప్రైవేటు విద్యార్థులు 1,850 మంది హాజరవ్వాల్సి ఉండగా వారిలో 1,028 మంది గైర్హాజరైనట్టు పేర్కొన్నారు. పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం ఫిజికల్ సైన్స్ పరీక్ష జరగనున్నట్టు ఆయన వెల్లడించారు.

ర్యాలీలకు అనుమతి తప్పనిసరి



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: ర్యాలీలకు వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ ఆదేశించారు. పెండింగ్‌లోని ఉన్న అన్ని ఫారాలను మార్చి 26 నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించా. శుక్రవారం విజయవాడ నుంచి వీడియా కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలోని 2,136 పోలింగ్ కేంద్రాల్లోనూ వంద శాతం మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. డీఆర్వో పెంచల కిషోర్, పలువురు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎంబీయూలో ఐసీఈసీసీఈఎస్-2024 సదస్సు



సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంబీయూ యూనివర్సిటీ ప్రతినిధులు

చంద్రగిరి: శ్రీసాయినాథ నగర్‌లోని మోహన్ బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)లో శుక్రవారం అడ్వాన్సింగ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ అండ్ సొల్యూషన్స్ ఫర్ ది ఫ్యూచర్(ఐసీఈసీసీఈఎస్) థీంతో ఎనర్జీ కంట్రోల్ కంప్యూటరింగ్, ఎలక్ట్రానిక్ సిస్టమ్స్‌పై 5వ అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని పలు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు హాజరయ్యారు. ముందుగా వక్తలు సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇన్నోవేషన్స్ ఇన్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై పలువురు ప్రసంగించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వీసీ ఆచార్య నాగరాజ రామారావుతో పాటు యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఆర్టీసీ డ్రైవర్



గురవారెడ్డి, ఆర్టీసీ డ్రైవర్

చంద్రగిరి: మండలంలో జరిగిన ఓ రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవరు పాల్గొనడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకెళితే.. మండలంలోని మండపంపల్లికి చెందిన గురవారెడ్డి తిరుపతి ఆర్టీసీ డిపోలో డ్రైవరుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం గంగుడుపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అన్నీ తానై వ్యవహరించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లఘించి ప్రచారం చేపట్టడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఆయన సారా తయారీ కోసం ఊటను ఏర్పాటు చేయడంతో అప్పట్లో అతన్ని పోలీసులు, ఎస్ఈబీ అధికారులు మందలించినట్లు తెలిసింది. ఎన్నికల అధికారులు స్పందించి గురవారెడ్డిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


అన్నదానం ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాత

తిరుమల: టీటీడీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్, తిరుపతికి చెందిన ప్రొఫెసర్ నారాయణరావు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. శుక్రవారం తిరుమలలోని ఈవో నివాసంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డికి దాత డీడీని అందజేశారు.

సమరోత్సాహం



నారాయణవనంలో నిర్వహించిన ర్యాలీలో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్

'సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి. నేనిచ్చిన పిలుపు మేరకు 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించారు. అదేమాదిరిగా ఈ సారి కూడా నేను హామీ ఇస్తున్నా. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నూకతోటి రాజేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు సహకరించండి' అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సత్యవేడు నియోజకవర్గంలో ఆయన ఒకేరోజు ఏడు మండలాల్లో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించి కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

- సత్యవేడు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన
- ఒకే రోజు ఏడు మండలాల్లో ఎన్నికల ప్రచార సభలు
- భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు

వరదయ్యపాళెం: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని రాష్ట్ర మంత్రి, రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సత్యవేడు నియోజకవర్గంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. నియోజకవర్గంలోని నారాయణవనం, కేవీబీపురం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, బీఎన్‌కండ్రిగ మండలాల్లో జరిగిన బహిరంగ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అటు పార్టీ శ్రేణులను, ఇటు ప్రజలను ఉత్తేజపరిచారు. సుడిగాలి పర్యటనతో ఏడు మండలాల్లో ఒకే రోజు పర్యటించి ఒక్కసారిగా వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహానికి నాంది పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. సత్యవేడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమన్నారు.

అరాచకాలకు పాల్పడితే సహించం

వైఎస్సార్‌సీపీ అండతో గెలుపొంది ప్రతిపక్ష పార్టీలోకి వెళ్లిన ప్రత్యర్థుల అరాచకాలు మితిమీరుతున్నాయని, వీటికి భయపడాల్సిన అవసరం లేదని నారాయణవనంలో జరిగిన బహిరంగ సభలో పార్టీ శ్రేణులు, ప్రజలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండి రానున్న ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని సూచించారు.





నారాయణవనంలో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే రెండోసారి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మద్దిల గురుమూర్తిని కూడా భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

ప్రజల ముఖాల్లో శాశ్వత చిరునవ్వు

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల చల్లని పాలనలో పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో జరిగిన ప్రచార సభల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2019కి ముందు అభివృద్ధి పేరుతో దోపిడీ పాలన చేసి పెత్తందారులకు కమీషన్లను కట్టబెట్టిన చరిత్ర చంద్రబాబుదైతే.. తర్వాత వచ్చిన జగనన్న పాలనలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో సంక్షేమ పథకాల నగదు జమవుతూ, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచిన ఘనత సీఎం జగనన్నదన్నారు. ఒక్క సత్యవేడు నియోజకవర్గంలోనే 87వేల కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.1,400 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమైనట్లు వివరించారు.

రెట్టించిన ఉత్సాహం

ఎన్నికల శంఖారావం భారీ బహిరంగ సభలు నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహాన్ని నింపాయి. బహిరంగ సభలకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఇది పార్టీ శ్రేణులకు రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చింది.

సత్యవేడు అభివృద్ధే ధ్యేయం

ప్రజలకు అందుబాటులో ఉండి సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తనవంతు కృషి చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తెలిపారు. ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామగ్రామంలో తాను పర్యటిస్తానని, ఆ సమయంలో తన దృష్టికి వచ్చే సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తిస్తూ మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపునకు పార్టీ శ్రేణులు, నాయకులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు.

అదే మా ధైర్యం



ర్యాలీలో అభివాదం చేస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

పిల్లల విద్య కోసం నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, ఇంగ్లిష్ మీడియం చదువులు ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలి పారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు వైద్యం అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ అని చెప్పిన వారికి కూడా మనం సంక్షేమ పథకాలు అందించామని, ఇలాంటి తరుణంలో ప్రతి ఇంటికీ వెళ్లి మాకు ఓటు వేయండి అని అడిగే అవకాశం, ధైర్యం మనకు జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా, మాజీ ఎమ్మెల్యే సురాజ్, మాజీ ఎమ్మెల్సీ ఎండపల్లి శ్రీనివాసులు రెడ్డి, తాడిపర్తి నియోజకవర్గ పరిశీలకులు బీరేంద్రవర్మ, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ బాషా, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్‌బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కేవీ.భాస్కర్‌నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి, తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ వేలూరు రాకేష్, పార్టీ మండల కన్వీనర్లు నాయుడు దయాకర్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, అపరంజిరాజు, సారకాయలు, ఆరణి విద్యానాథరెడ్డి, గవర్ల కృష్ణయ్య, వెంకటచలపతిరాజు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.





పిచ్చాటూరు సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి, పక్కన ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్

చరిత్రలో నిలిచేలా తిరుపతి అభివృద్ధి

'గత 40 ఏళ్లలో తిరుపతిలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేశా. 22 మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి రూపురేఖలే మార్చేశా. ఇవి ఇప్పుడు స్థానికులతోపాటు శ్రీవారి భక్తులకు స్వర్గధామంగా ఉన్నాయి. మీ ఆశీస్సులతో మరింత అభివృద్ధి చేయాలని మీ ముందుకొచ్చా. వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించండి' అని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం తన తండ్రి, ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.



భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి (ఇన్‌సెట్) భూమన అభినయ్‌కి వీరతిలకం దిద్దుతున్న ఆలయ అర్చకులు

- రూ.1,700 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దా
- 22ఏ రద్దుతో 8 వేల కుటుంబాల్లో వెలుగులు నింపా
- ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేస్తా
- వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించండి
- తాతయ్యగుంట గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు
- 10, 11 డివిజన్ల నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ప్రపంచ రాజకీయ చరిత్రలో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే వైఎస్సార్‌సీపీని తిరిగి గెలిపిస్తాయని తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లి ఆలయంలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరిప్రతాప్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కే.బాబుతో పాటు పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయన తన తల్లిదండ్రులు భూమన కరుణాకరరెడ్డి, భూమన రేవతి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత గంగమ్మ ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు భూమన అభినయ్‌కి వీరతిలకం దిద్ది విజయీభవ అని ఆశీర్వదించారు. అనంతరం తిరుపతి నగర పరిధిలోని 10, 11 డివిజన్లలో కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికా రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ ఆధ్వర్యంలో భూమన అభినయ్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలోని ప్రజలు భూమన అభినయ్‌రెడ్డికి అడుగడుగునా హారతులు పట్టి ఆత్మీయంగా స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. 'నీకే మా మద్దతు'.. ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం' అంటూ నినాదాలు చేశారు.

అభివృద్ధి చేశాకే ఓట్లు అడుగుతున్నా

అనంతరం భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపాయన్నారు. జగనన్న సహకారంతో గత 40 ఏళ్లలో ఎన్నడూ జరగనంతగా రూ.1,700 కోట్లతో తిరుపతిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్టు వెల్లడించారు. తిరుపతిలో నిర్మించిన 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లు శ్రీవారి భక్తులకు స్వర్గధామంగా మారాయన్నారు. 22ఏ రద్దుతో 8వేల కుటుంబాల్లో వెలుగులు నింపామని గుర్తుచేశారు. అందరిలా ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడగడం లేదని, తాను అభివృద్ధి చేశాకే ప్రజల వద్దకు వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానన్నారు. తిరుపతి ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి ప్రజలంతా తనను తమబిడ్డగా ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, మార్కెట్ గురవారెడ్డి, దొరైరాజ్, దుద్దేల బాబు, బొమ్మగుంట రవి, దేవదానం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు నల్లాని బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నయనారు మధుబాల, కార్పొరేటర్లు, వివిధ ఆలయాలు, సంస్థల డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి



నీ ఓటు మాకే అవ్వా : ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అభ్యర్థి, మేయర్

శిక్షణకు హాజరుకాని వారికి షోకాజ్ నోటీసులు



సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: రెండు రోజుల క్రితం నియోజకవర్గాల వారీగా నిర్వహించిన పీఓలు, ఏపీఓల శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నోడల్ అధికారులు, ఈఆర్వోలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికలకు యాప్‌ల ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాల్లో పరిష్కారం ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్‌కు ముందు మంజూరైన పనులు, వాటి ప్రారంభమైన వివరాలను శనివారం సాయంత్రానికి జిల్లా కేంద్రానికి అందేలా చూడాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వారి వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. శాంతి భద్రతలు సక్రమంగా అమలుచేయడానికి పోలీసులు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. బూత్ లెవెల్ బ్యాగ్స్ (బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్) ద్వారా బూత్ లెవెల్ క్యాంపెయిన్ నిర్వహణతో ఎథికల్ ఓటింగ్‌ను ప్రచారం చేయాలని సూచించారు. ప్రతికూల వార్తలపై నివేదికలు అదే రోజు 12 గంటల్లోపు రావాలని కోరారు. ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా యూత్ పోలింగ్ బూత్, మహిళా పోలింగ్ బూత్, పీడబ్ల్యూడీ పోలింగ్ బూత్, థీమ్ బేస్డ్ పోలింగ్ బూత్ లు పులికాట్ లేక్, వెంకటగిరి శారీస్, కలంకారీ, ఐజర్, ఐఐటీ, శ్రీసిటీ, చంద్రగిరికోట, శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో తిరుపతి ఈఆర్వో అదితి సింగ్, డీఆర్వో పెంచల కిషోర్, ఈఆర్వోలు నిశాంత్‌రెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రముని, రామ్మోహన్, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

భారీగా వైఎస్సార్‌సీపీలో చేరిక

- వాడవాడలా తరలివస్తున్న అభిమానులు
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయమే లక్ష్యంగా అడుగులు


పిచ్చాటూరులో యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పిచ్చాటూరు: మండలంలోని బీజేపీ, టీడీపీకి చెందిన పలువురు యువకులు శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక పీడబ్ల్యూడీ గ్రౌండ్‌లో జరిగిన భహిరంగ సభలో సుమారు 30 మంది యువకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, వైఎస్సార్ టీయూసీ మండల అధ్యక్షులు మునిరాజ మంత్రికి పరిచయం చేశారు. వీరందరికీ మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరినవారిలో అప్పంబట్టు గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు భూపాలన్, మణిగండన్, జయప్రకాష్, సతీష్‌కుమార్, సతీష్, టీడీపీకి చెందిన బాలాజీ, దయాళన్, ముడియూరు పంచాయతీకి చెందిన మునీంద్ర, జయరామ్, పాండి, ధనపాల్, మణి, గోపాలకృష్ణ, వెంకటేష్, నాగరాజు ఉన్నారు.

వలసల వెల్లువ

పెళ్లకూరు: ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వెల్లువ కొనసాగుతోంది. నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సమక్షంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. గత కొన్ని రోజులుగా మండలంలోని అనేక ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకొంటున్నారు. 2014, 2019 ఎన్నికల్లో సూళ్లూరుపేట అసెంబ్లీ స్థానం నుంచి కిలివేటి సంజీవయ్య విజయఢంకా మోగించినట్లు కామిరెడ్డి తెలిపారు. ముచ్చటగా మూడోసారి కూడా భారీ మెజారిటీతో ట్రిబుల్ ధమాకా మోగిస్తారంటూ సత్యనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులందరినీ ఒక్కతాటిపై సమాయత్తం చేసి ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తొలి కానుకగా అందిస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని బలమైన టీడీపీ కేడర్ జగనన్న సుపరిపాలనపై నమ్మకంతో కార్యకర్తలు, నాయకులు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి సంజీవయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి తమవంతు సహకారం అందించే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రతిపక్ష పార్టీకి ఏజెంట్లుగా ఉండేందుకు కార్యకర్తలు సుముఖంగా లేరన్నారు. ప్రతిరోజూ వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు కార్యకర్తలు చిల్లకూరుకు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకుందన్నారు.



సత్యవేడు: మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పీవీపురం టీడీపీ నాయకులు, పార్టీ కండువా వేసుకున్న టీడీపీ నేతతో బియ్యపు పవిత్రారెడ్డి

దక్కిలి మండల టీడీపీ నేతల చేరిక

వెంకటగిరి రూరల్: నేదురుమల్లి నివాసంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డక్కిలి మండలం, చాకలపల్లి గ్రామానికి చెందిన 40 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ కార్యకర్తలు నర్రావులు ప్రకాశంనాయుడు, సునీల్‌మాదవ్ ఆధ్వర్యంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీ.వెంకటేశ్వర్లు, టీ.రాంబాబు, జయ బాలకృష్ణయ్య, టీ.రవి, వెంకటయ్య, పుల్లయ్య, పెంచలయ్య, సుబ్బరామయ్య, వెంకటరమణయ్య, సురేష్, చిన్నబయ్యి, శీనయ్య, యోగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బక్కయ్య, శివశంకర్, వెంకటాద్రి, సిద్ధ య్య, పెంచలయ్య, వెంకటేశ్వర్లు, రమణయ్య, రంగయ్య, రత్నయ్య ఉన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి, లింగసముద్రం పంచాయతీ వైఎస్సార్‌సీపీ నేతలు పీ.పరంధామనాయుడు, గోవర్ధన్‌నాయుడు, దేవలపల్లి మాజీ సర్పంచ్ మాధమాల లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పార్టీలో చేరిన 90 మంది టీడీపీ కార్యకర్తలు

సత్యవేడు: సత్యవేడులో జరిగిన వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశాని హాజరైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ సమక్షంలో బీరేంద్రవర్మ ఆధ్వర్యంలో పీవీపురం పంచాయతీకి చెందిన 90 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పంచాయతీకి చెందిన జయబాబు, ప్రభాకర్‌రాజు, భాస్కర్‌రాజు, సుబ్రమణ్యంరాజు, మేమాద్రిరాజు, రామ్మూర్తి, వీ.నరేష్, గోవిందాచ్చారి, ఏసు, వెంకటేశులు, చెంచయ్య, జ్ఞానయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నాయకుడు

ఏర్పేడు: మండలంలోని కందాడు ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మణికంఠతోపాటు మరో పది మంది కార్యకర్తలు వైఎస్సార్ సీపీలోకి చేరారు. వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వీరరాఘవ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కందాటి ప్రభాకర్‌రెడ్డి, పారి నాగరాజు, కుప్పాల వెంకటేష్, శేఖర్‌రాజు, కమలాకర్‌రెడ్డి, రాంబత్తెయ్య, చల్లా సుబ్రమణ్యం, మణిరాజు, సాయి పాల్గొన్నారు.


పెళ్లకూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు (ఫైల్)


వెంకటగిరి : ఎస్సార్‌సీపీలో చేరిన దక్కిలి మండలం చాకలపల్లి టీడీపీ నేతలు

చెవిరెడ్డి మార్కు పాలనకు ఫిదా!


జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన రణధీరపురం వాసులు

- చంద్రగిరి నియోజకవర్గంలో భారీగా వైఎస్సార్‌సీపీలోకి వలసలు
- తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి సమక్షంలో చేరిన టీడీపీ, జనసేన నేతలు


మహంతువారిపల్లిలో మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న తెలుగు యువత నేతలు

తిరుపతి రూరల్: వందల కోట్ల అభివృద్ధి పనులు.. ప్రాణాలను ఫణంగా పెట్టి మరీ సేవా కార్యక్రమాలు.. పార్టీలు, రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలతో చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మార్కు పాలనకు నియోజకవర్గ ప్రజలు ఫిదా అవుతున్నారు. సంక్షేమ పథకాల అమలు, పట్టణాలతో పోటీపడేలా పల్లెల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, రణధీరపురం నుంచి జనసేన పార్టీకి చెందిన 50 మంది యువకులు, రామచంద్రాపురం మండలం, వెంకట రామాపురం పంచాయతీ, మొహంతువారిపల్లిలో టీడీపీకి చెందిన 45 కుటుంబాలు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని ఆయన వారికి భరోసా కల్పించారు. మీ భవిష్యత్‌కు నాది గ్యారంటీ అంటూ హామీ ఇచ్చారు. మోహిత్‌రెడ్డి పట్ల తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలు తన కుటుంబంగా భావించి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజాసేవ చేశారని గుర్తుచేశారు. అలాగే ఆనందయ్య మందును స్వయంగా తయారు చేయించి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించారని చెప్పారు. ఇంతచేసిన మా ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

మొహంతువారి పల్లిలో..

ఆర్సీపురం మండలం, వెంకటరామాపురం పంచాయతీ, మొహంతివారిపల్లిలో 45 కుటుంబాలు ఉన్నాయి. అన్ని కుటుంబాలు ఏకంగా వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఇప్పటి వరకు టీడీపీ మద్దతుగా ఉన్న ఆ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ విజయానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చిట్టిబాబు, జనార్దన్, మణి, వెంకటేష్, రాజేష్, గోపి, మాధవయ్య, సుందరం, మురళి, సుబ్బయ్య, ప్రతాప్, అయ్యప్ప, వెంకటయ్య, బాబు, సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కుప్పం భాస్కర్‌యాదవ్, రావిళ్లవారిపల్లి పంచాయతీ కన్వీనర్ వెంకటేష్‌నాయుడు, మార్కెట్ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షులు జ్యోతి, పులిగుంట కమిటీ చైర్మన్ మహిదరరెడ్డి, జానకీరామ్, పార్టీ సీనియర్ నాయకులు భానుప్రకాష్ రెడ్డి, పురుషోత్తంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రణధీరపురం నుంచి..

మంగళం పరిధిలోని రణధీరపురం పంచాయతీ నుంచి జనసేనలో ఉన్న 50 మంది యువత వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి బంగారు బాట వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో యోగి, శీను, నాని, పూర్ణ, ఎల్లయ్య, శీను, కునాల్ తదితరులు ఉన్నారు. సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ ఉమాపతి, పంచాయతీ అధ్యక్షులు రజాక్, నాయకులు పాల్గొన్నారు.


పార్టీలో చేరేందుకు వచ్చిన టీడీపీ మహిళలు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ Regular/DistanceAdmissions. B.Tech, M.Tech, Dip, BA, B.Com, B.Sc, BBA,BCA, BLis,MA, M.Com, M.Sc, MBA, MCA,Ph.D,M.Phil,Nursing,BPT, Paramedical, Ag.B.Sc, 10th and 12th APOSS. Maruthi Academy,Tpt:90320 30146 / 147.

DIRECT FINAL YEAR

■ Direct Final Year: 10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, MSC, MCA, MBA, MLIS Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 9032030124

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

Real Estate

FLATS FOR SALE

■ Tirupati Near Vaikuntapuram Arch, LC Residency, 4th Floor, South Face 1045 Sft, Fully Wood Work. Contact Cell: 9542706554.

PLOTS FOR SALE

■ తిరుపతి నుండి కేవలం 6KM లో ఖరీదైన CPR & విష్ణు ప్రియా విల్లాస్, అకార్డ్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, ఎమరాల్డ్, శ్రీ చైతన్య కాలేజీ దాటగాన సి.రామాపురం వద్ద 100 అ॥ రోడ్‌కు టైన్ టెంపుల్ ప్రక్కన, శ్రీ పద్మావతి లీలా కృష్ణ గార్డెన్స్ ఫేజ్-1 నందు ఇల్లు, విల్లా, అపార్ట్‌మెంట్ కట్టుకునే తుడా అప్రూవ్డ్ లేఔట్ వెనుక మా ఫేజ్-2 నూతన వెంచర్ త్వరలో ప్రారంభం ప్లాట్స్ రిజర్వేషన్ బుకింగ్స్‌కు సంప్ర ✆ 7386143336.

■ తిరుపతి బస్టాండ్ నుండి 9 K.Mలో తాజ్ 5 స్టార్ హోటల్, రాహుల్ బిజినెస్ సెంటర్, తనపల్లి సుబ్రమణ్యం స్వామి టెంపుల్ దాటగానే కమ్మపల్లి దగ్గర వెంటనే ఇల్లు కట్టుకునే Plots & విద్యానగర్ కాలనీ పక్కన L.S.నగర్ నందు కొత్త అపార్ట్‌మెంట్ లో 2 BHK Flats అమ్మబడును.9063731718.

■ తిరుపతి రేణిగుంట రోడ్డు, ఈనాడు ప్రక్కన లక్ష్మీ వెంకటేశ్వరా నగర్, ఫైనల్ Approved వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. (No Brokers). 9948536979.

■ IIT తిరుపతి ఏర్పేడు వెంకటగిరి నేషనల్ హైవేకి దగ్గర టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాల ప్రక్కన అయోధ్య టౌన్‌షిప్ నందు ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు డైరెక్ట్ ఓనర్ ✆ 9502774175, 7995992114

Services

■ లీగల్ & డిటెక్టివ్ (ప్రై): సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, ప్రాపర్టీ, డివోర్స్, హై కోర్ట్, సుప్రీమ్ కోర్ట్ పెండింగ్ కేసుల Fast సెటిల్‌మెంట్ మరియు వెరిఫికేషన్ కొరకు అడ్వకేట్ AS రెడ్డి: 9676094111.

Wanted

■ తిరుపతిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. 8గం.లు, 12 గం.లు డ్యూటీ,జీతం: 9,000-11,000. సంప్ర: 8125223207, 7095939754.

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు స్త్రీలు కావలెను. Q:10th to Any Degree, S:10,000 to 15,000 + Incentives, సంప్ర: 9346960329, 9994186192.

■ Required- Marketing Person (Experienced/ Fresh) for well established manufacturing company of Agriculture Products at (Andhra Pradesh), ✆ 9145432630.

■ తిరుపతి మరియు తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. తిరుమలలో వసతి, భోజనం ఫ్రీ. సంప్రదించండి సెల్: 9100518607.

■ Wanted Teaching Staff to Teach BPT, B.Sc Nursing, GNM Students in Tirupati, Qual: MPT/BPT+Exp., M.Sc (N) / B.Sc(N)+Exp. M.Sc (Anotomy, Physiology, Pathology, MLT) Full Time / Part Time. Cont: 8125050005.

■ తిరుపతిలో ప్రముఖ నర్సింగ్, ఫిజియోథెరపి కాలేజికి అడ్మిషన్స్ చేయడానికి అడ్మిషన్ కౌన్సిలర్స్, కన్సల్టెంట్స్, PRO's, లేడీ టెలికాలర్స్ & బస్ హెవీ డ్రైవర్స్, లేడీ హాస్టల్ వార్డెన్స్ కావలెను.80082 80062.

■ తిరుపతిలోని శ్రీమంతుల ఇళ్లలో పని చేయుటకు ఆడ/మగవారు 24/7 వర్క్ చేయుటకు కావలెను. జీ: 16000/- - 20000/- ఫ్రీ రూం+ భోజనం. సంప్ర: 8125039174, 8125039175

■ Wanted Bank Field Verification Executives : Gudur, Naidupeta, Sri City. Contact Cell: 72888 03402, 79818 01911.

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694.

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ. 18k. ఫోన్: 9640258899 / 9640468899

■ కష్టపడే వారు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూమ్ + భోజనం. HYD. ఫోన్: 7993588999.

■ బీకాం డిగ్రీ అకౌంటెంట్స్, ERP 9 ప్రెషర్, బిస్కెట్‌ఫ్యాక్టరీ, ఆట మిషన్ ఆపరేటర్స్, SPA లో బ్యూటీషన్, ఆఫ్రికా దేశంలో పని చేయుటకు కావలెను. ఫోన్: 9666653527.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి ప్రతిస్పందించే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వాణిజ్యలైన్ల ప్రకటనకు రూ. 375/- ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ.: 90/- G.S.T 5% అదనం

CONTACT : 9440166091, 9951602970

యువతి ఆత్మహత్య

సూళ్లూరుపేట : ప్రేమ వివాహం చేసుకునేందుకు ఇంట్లో ఒప్పుకోలేదని, ప్రియుడు కూడా సరైన సమాధానం చెప్పలేదని నవ్యశ్రీ(25) అనే యువతి సూళ్లూరు నాగరాజుపురంలో గురువారం రాత్రి ఉరివేసుకుందని ఎస్‌ఐ రహీంరెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం దొండపాడుకు చెందిన చింతబత్తిన నవ్యశ్రీ అపాచీ కంపెనీలో పనిచేస్తూ సూళ్లూరు నాగరాజుపురంలో అద్దె ఇంట్లో సహచర మహిళా కార్మికులతో కలిసి ఉంటోంది. నాయుడుపేటకు చెందిన రవి అనే సహచర కార్మికుడితో పరిచయం పెరిగింది. వీరిద్దరూ వివాహం చేసుకోవాలని నవ్యశ్రీ ఇంట్లో తన అక్కతో చెప్పడంతో ఆమె మందలించింది. అదేవిధంగా రవిని అడగడంతో ఆయన కూడా ఇంట్లో తల్లిదండ్రులతో చెప్పి చేసుకుంటానని చెప్పాడు. దీంతో నవ్యశ్రీ మనస్తాపానికి గురై గురువారం గదిలో ఎవరూ లేనపుడు ఉరివేసుకుని మృతి చెందింది. సంఘటన జరిగిన కొద్ది సేపటికి పోలీసులకు సమాచారం అందడంతో ఎస్‌ఐ రహీంరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి


నాయుడుపేట టౌన్ : మండల పరిధిలోని విన్నమాల గ్రామ చెరువులో పడి వృద్ధుడు మృతిచెందాడు. మృతుడు వాకాడు మండలం, తిరుమూరు గ్రామానికి చెందిన దార జాకరయ్య(74)గా పోలీసులు గుర్తించారు. వృద్ధుడి కుటుంబ సభ్యులు శుక్రవారం నాయుడుపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకుని వృద్ధుడి మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలలో చూసి గుర్తించారు. జాకరయ్యకు మతి స్థిమితం సరిగాలేదన్నారు. వారం రోజుల కిందట ఇంటి నుంచి వచ్చేశాడని వివరించారు. ఆయనకు మతి స్థిమితం సరిగా లేక చెరువులో దిగి మృతి చెంది ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ గోపి తెలిపారు.

వెళ్లొస్తా నేస్తమా!


అడుగంటిన నీటిలో ఈతాడుతున్న గూడ బాతులు, విహరిస్తున్న గూడ బాతు

'ఖండాంతరాలు దాటి వచ్చాము. సుదీర్ఘ ప్రయాణం చేసి అలసిపోయాము. ఇక్కడ మీరు ఏర్పాటు చేసిన ఆతిథ్యంతో సేద తీరాము. పొదరిల్లు కట్టుకుని సంతోషంగా గడిపాము. పిల్లలను చేసుకుని మురిసిపోయాము. మమ్మల్ని చూసేందుకు వచ్చే పర్యాటకులు.. పక్షి ప్రేమికుల ఉత్సాహం చూసి ఉప్పొంగిపోయాము. ఇన్నాళ్లూ మమ్మల్ని ఆప్యాయంగా చూసుకున్నందుకు ధన్యవాదాలు. మిమ్మల్ని విడిచి వెళ్తున్నందుకు బాధగా ఉన్నా.. ప్రకృతి ప్రకోపం కారణంగా తప్పడం లేదు. వెళ్లొస్తాం.. నేస్తమా..?' అన్నట్టుంది కదూ ఈ చిత్రంలోని విదేశీ విహంగాల తీరు..! సీజన్ ముగియడంతో దాదాపు పది రోజుల నుంచి విదేశీ విహంగాలు స్వదేశాలకు పయనమవు తున్నాయి. ప్రస్తుతం నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రంలో కొన్ని రకాల విదేశీ విహంగాలు మాత్రమే విడిది చేస్తున్నాయి. ఎండ తీవ్రతతో పాటు కేంద్రంలో పక్షులు కూడా పెద్దగా లేకపోవడంతో సందర్శకులు, పక్షి ప్రేమికుల సంఖ్య బాగా తగ్గిపోయింది.

– దొరవారిసత్రం



పక్షుల కేంద్రంలోని చెరువులో అడుగంటిన నీళ్లు, బస చేస్తున్న గూడబాతులు, నీటి కాకుల పిల్లలు

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

- పలు చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్
- 66 గ్రాముల బంగారు నగలు, 250 గ్రాములు వెండి వస్తువులు స్వాధీనం


వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ గోపి

నాయుడుపేట టౌన్: తాళం వేసి ఉన్న ఇళ్లే అతని టార్గెట్. ఇటీవల నాయుడుపేట, సూళ్లూరుపేట, గూడూరు ప్రాంతాల్లో వరుస చోరీలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నాయుడుపేట అర్బన్ సీఐ శ్రీనివాసరెడ్డి కథనం.. అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని చంద్ర కాలనీకి చెందిన కావడి సోమశేఖర్ తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవాడు. అతనిపై పలు జిల్లాల్లో 20కిపైగా కేసులు ఉన్నాయి. గతంలో పలు కేసులకు సంబంధించి సోమశేఖర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి పీలేరు, మదనపల్లి జైలుకు తరలించారు. ఇటీవల నాయుడుపేట, సూళ్లూరుపేట, గూడూరు టూ టౌన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలు జరగడంతో పోలీసులు నిందితుడిని గుర్తించారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని జాతీయ రహదారి కూడలి ప్రాంతంలో నిలుచుకుని ఉన్న సోమశేఖర్‌ను ప్రత్యేక పోలీసుల బృందం పట్టుకుంది. అతని వద్ద 66 గ్రాముల బంగారు నగలు, 250 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్ విధించినట్టు వెల్లడించారు. ఇదిలావుండగా కొద్ది రోజులు కిందట పట్టణంలో ఓ హోల్‌సేల్ వంట నూనెల దుకాణంలో చోరీకి పాల్పడిన నిందితులను విజయవాడ వద్ద పోలీసులు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. అలాగే పట్టణంలోని దర్గా వీధిలో ఓ జ్యువెలరీ దుకాణంలో ఇటీవల జరిగిన చోరీకి సంబంధించి విచారణలో రూ.1.5 లక్షల వెండి వస్తువులు, చిన్నపాటి బంగారు నగలు మాత్రమే అపహరణకు గురైనట్టు వెల్లడించారు. ఆయన వెంట ఎస్‌ఐ గోపి ఉన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ సంస్థ : ఇండియన్ బ్యాంకు చే ప్రాయోజితం) HO-చిత్తూరు
రేణిగుంట శాఖ, తిరుపతి జిల్లా, సెల్: 88866 44079

అనుబంధము - 'IV'-ఎ (రూల్ 8(6) యొక్క అంశాలు చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు మరలా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదవండి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల ఈ సేల్ కొరకు అమ్మకం ప్రకటన.

[illegible] సప్తగిరి గ్రామీణ బ్యాంక్, రేణిగుంట శాఖ [illegible] "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" "ఎక్కడ ఏది ఉన్నది అక్కడ అలానే" ప్రాతిపదికన వేలము ద్వారా తేది.10-04-2024 న విక్రయించుటకు నిర్ణయించడమైనది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 6 (2) మరియు 8 (6) ప్రకారం, [illegible] 2002 ప్రకారం. [illegible] 15 రోజుల నోటీసుగా [illegible]

రుణగ్రహీత & తనఖాదారు : 1) శ్రీ కె వంశీ, తండ్రి : కె శ్రీహరి, డి.నెం.15-83, [illegible] రేణిగుంట (గ్రా.), రేణిగుంట (మం.), తిరుపతి (జిల్లా), పిన్-517520
హామీదారు : 2) శ్రీ ఆర్ విద్యాసాగర్, తండ్రి : ఆర్ కృష్ణమూర్తి, డి.నెం.2-71/2, [illegible] రేణిగుంట (గ్రా.), రేణిగుంట (మం.), తిరుపతి (జిల్లా), పిన్-517520

విషయం: సప్తగిరి గ్రామీణ బ్యాంకు, రేణిగుంట శాఖ వద్ద గల
మీ SGB PLOT Loan Account No -50046100806 గురించి:

తేది.21-03-2024 నాటికి బకాయి రూ.22,27,133/- మరియు తేది.22.03.2024 నుండి అదనపు వడ్డీ, ఖర్చులు.

డిమాండ్ నోటీసు తేది తేది.17-10-2023 | స్వాధీనత తేది 20-01-2024

స్థిరాస్తి వివరములు: తిరుపతి జిల్లా, శ్రీ [illegible] రేణిగుంట [illegible] సర్వే నెం.188/1 లో గల ఖాళీ స్థలం [illegible]
హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు రోడ్, పడమర : కె రామచంద్రారెడ్డి గారి స్థలం. ఉత్తరం : [illegible] గారి స్థలం, దక్షిణం : [illegible] గారి స్థలం.
తూర్పు నుండి పడమర : 54 అడుగులు లేదా 16.130 మీ.లు. ఉత్తరం నుండి దక్షిణం : 40 అడుగులు లేదా 12.200 మీ.లు.
2160 చ.అడుగులు లేదా 240 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం.

రిజర్వ్ ధర: రూ.23,50,000/- | ధరావతు : రూ.2,35,000/- | [illegible] : లేవు

వేలం తేది, సమయం & ప్రదేశం: తేది.10-04-2024 (బుధవారం), సాయంత్రం గం.4.00 లకు సప్తగిరి గ్రామీణ బ్యాంక్, రేణిగుంట శాఖ వద్ద
టెండరు సమర్పించుటకు ఆఖరు తేది : 10-04-2024, (బుధవారం) & మధ్యాహ్నం గం.3-00 వరకు

వివరముల కొరకు బ్యాంకు వెబ్‌సైట్ www.saptagirigrameenabank.in చూడగలరు. టెండరు ఫారములు 1. బ్రాంచ్ మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, రేణిగుంట బ్రాంచ్ వద్ద. 2. ఏజిఎమ్ / చీఫ్ మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, హెడ్ ఆఫీస్, చిత్తూరు వద్ద 3. రీజనల్ ఆఫీస్ – సప్తగిరి గ్రామీణ బ్యాంక్-తిరుపతి వద్ద లభించును.
వివరములకు బ్రాంచ్ మేనేజర్, రేణిగుంట బ్రాంచ్, సెల్: 88866 44079 వారిని సంప్రదించగలరు.

ప్రదేశం : తిరుపతి
తేది : 22-03-2024

సం/- అధీకృత అధికారి
సప్తగిరి గ్రామీణ బ్యాంక్